


జిల్లా విపత్తు సహాయ నిధికి శ్రీసిటీ రూ. కోటి విరాళం

ప్రజాశక్తి- వరదయ్యపాలెం



వరద సహాయక చర్యలకు మద్దతుగా శ్రీసిటీ పారిశ్రామిక కుటుంబం వారి కార్పొరేట్ సామాజిక బాధ్యత చర్యల్లో భాగంగా, జిల్లా విపత్తు సహాయ నిధికి కోటి రూపాయల విరాళాన్ని ఇచ్చింది. ప్రభుత్వ పరిశ్రమల శాఖ కార్యదర్శి డాక్టర్ యువరాజ్, సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సమక్షంలో శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి విరాళం చెక్కును తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సాల్ కు అందజేశారు.

టిహెచ్‌కె ఇండియా పరిశ్రమచే అంబులెన్స్ విరాళం..

సీఎస్ఆర్ చొరవలో భాగంగా శ్రీసిటీలోని లీనియర్ మోషన్ గైడ్‌లను ఉత్పత్తి చేసే ప్రముఖ జపనీస్ పరిశ్రమ టి హెచ్ కె ఇండియా రూ.29 లక్షల విలువైన అంబులెన్స్‌ను శ్రీసిటీ ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ కి విరాళంగా ఇచ్చింది. దీనిని లాంఛనంగా పరిశ్రమల శాఖ కార్యదర్శి ద్వారా ఐలా కు అందజేశారు.

'అమిత్ షా'పై ఆగ్రహం

జిల్లావ్యాప్తంగా ఉవ్వెత్తున నిరసనల పర్వం
బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్


యూనివర్సిటీలో విద్యార్థిసంఘాల ఆధ్వర్యంలో..

ప్రజాశక్తి - తిరుపతి టౌన్, యంత్రాంగం

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై హోంమంత్రి అమిత్‌షా పార్లమెంట్ సాక్షిగా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ జిల్లావ్యాప్తంగా నిరసనల పర్వం సాగింది. అమిత్‌షాను హోంమంత్రిపదవి నుంచి తొలగించాలని, బహిరంగంగా క్షమాపణ చెప్పాలని దళిత, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ఓ ప్రకటనలో అమిత్ షా వ్యాఖ్యలను ఖండించారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయినా దేశ ప్రజల మనోభావాలు దెబ్బతినేలా అంబేద్కర్‌ను అవమానిస్తూ రాజ్యసభలో మాట్లాడటం సబబు కాదని హితవు పలికారు.

తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద సిఐటియు, కెవిపిఎస్, ఐద్వా, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన సాగింది. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి.సుబ్రమణ్యం, నగర ప్రధాన కార్యదర్శి కె.వేణుగోపాల్, సిపిఐ జిల్లా కార్యదర్శి వి. మురళి, డివైఎఫ్ఐ అధ్యక్షులు నరేంద్ర, ఐద్వా నాయకురాలు ఎం.జయంతి, కెవిపిఎస్ కార్యదర్శి ఎండి శ్రీనివాసులు అమిత్‌షా వ్యాఖ్యలను ఖండించారు. అహంకారపూరితంగా మాట్లాడిన అమిత్‌షా బహిరంగంగా ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.


క్యాంపస్‌లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఎస్వీ యూనివర్సిటీ గేటు వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నల్లరిబ్బన్లు కళ్లకు కట్టుకుని ప్లకార్డులతో నిరసన తెలిపారు. నాయకులు జయచంద్ర, డాక్టర్ పి.సాయిలక్ష్మి, జి.చిన్నబాబు, కె.సుమన్ పాల్గొన్నారు. రాజ్యాంగం ఉంటేనే పదవులు,రిజర్వేషన్లు అమలవుతాయన్నారు. ఎస్వీయూలో ప్రకాశం భవనం ముందు అఖిలపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అమిత్‌షా చిత్రపటాన్ని దగ్ధం చేశారు. ఎస్ఎఫ్ఐ నేతలు అక్బర్, రవి, ఏఐఎస్ఎఫ్ నేత చిన్న, ఎన్ఎస్‌డబ్ల్యుఐ నేత మల్లికార్జున, జిఎన్ఎన్ నేత శివశంకర్ నాయక్, బిజెఎస్ నేత మహేంద్ర నాయక్ పాల్గొన్నారు. రాజ్యాంగంపైన, జాతీయ జెండాపైనా బిజెపికి గౌరవం లేదని మరోసారి నిరూపితమయ్యిందన్నారు. బిఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్, అఖిల భారత అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు చింతమాకుల పుణ్యమూర్తి తదితరులు నిరసన తెలిపారు.

రేణిగుంటలో అంబేద్కర్ విగ్రహం ఎదుటకెవిపిఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సెల్వరాజ్, హరినాథ్, సిమెచ్ ఐజయ్య, సత్యశ్రీ, దిలీప్‌బాష, తులసీరాజన్, కరీముల్లా, కృష్ణ, వెంకటరమణ, ఈశ్వరమ్మ పాల్గొన్నారు. మహాత్మాగాంధీ విగ్రహం వరకూ నిరసన ప్రదర్శన చేపట్టారు. వెంకటగిరి తహశీల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు నాయకులు వడ్డిపల్లి చెంగయ్య ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. పెంచలయ్య, సుబ్బరామయ్య, నాగమణి, గీత, ధనలక్ష్మి, భాస్కర్, రమణయ్య, రాజయ్య, కృష్ణయ్య పాల్గొన్నారు. నాగలాపురంలో కెవిపిఎస్ మండల అధ్యక్షులు మురగేష్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. శ్రీకాళహస్తిలో అంబేద్కర్ కూడలి వద్ద నిరసన కార్యక్రమంలో 'భగవంతుని స్మరిస్తే పుణ్యం వస్తుందో రాదో తెలియదు గానీ, అంబేద్కర్‌ను తలిస్తే రాజ్యాంగ ఫలాలు దక్కుతాయి' అని హితవు పలికారు. అంగేరి పుల్లయ్య, గంధం మణి, జనమాల గురవయ్య, షరీఫ్, చందమామల కోటయ్య, కుమార, రాపూరు సుబ్రమణ్యం పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులుతలపా దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరసన జరిగింది. గూడూరులో కెవిపిఎస్ పట్టణ అధ్యక్షులు దారా కోటేశ్వరరావు, కార్యదర్శి అడపాల ప్రసాద్, సిపిఎం ప్రాంతీయ ఆర్గనైజర్ జోగి శివకుమార్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కెవిబిపురంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి జనార్ధన్, కెవిపిఎస్ మండల అధ్యక్షులు నాగలాపురం నాగరాజు ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. సూళ్లూరుపేటలో కార్యదర్శి సి.చంద్రశేఖర్, సిఐటియు నాయకులు వీరయ్య, రమణయ్య, కె.లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఆందోళన జరిగింది.

ఏర్పేడు మండలం కందాడలో రైతుసంఘం జిల్లా కార్యదర్శి పి. హేమలత ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. రంగయ్య, శంకర్‌రెడ్డి, మురగయ్య పాల్గొన్నారు. ఓజిలిలో సిపిఎం నాయకులు శివకవి ముకుంద ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. జోగి శివయ్య, శ్రీనివాసులు, రమణయ్య, నారాయణ పాల్గొన్నారు. పుత్తూరులో కెవిపిఎస్ డిహెచ్‌పిఎస్ నాయకులు వెంకటేష్, డి.మహేష్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.



శ్రీకాళహస్తిలో...



తిరుపతిలో..



చలిని సైతం లెక్కచేయక...


ప్రజాశక్తి - గూడూరు టౌన్

చిరు ఉద్యోగులపై గూడూరు డిపో అధికారి కక్షసాధింపు చర్యలను నిరసిస్తూ ఎనిమిదో రోజు చలిని సైతం లెక్కచేయక ఎస్‌డబ్ల్యుఎఫ్ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్ష గురువారం కొనసాగింది. దీక్షలో ఎస్‌కె సిరాజ్, ఎం.శేషయ్య కూర్చున్నారు. గూడూరు పట్టణ సిఐటియు అధ్యక్షులు బివి రమణయ్య మాట్లాడుతూ పది రోజులుగా వరుస తుపాన్లు, వాయుగుండాలు, భారీ వర్షాలు కురుస్తున్నా, గజగజలాడే చలిని సైతం లెక్కచేయక చేయని తప్పులకు సస్పెండ్ అయ్యి పోరాడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో ఉన్నతాధికారుల నుంచి స్పందన లేకపోవడం కక్ష సాధింపు చర్యల్లో భాగమేనని అన్నారు. డిపో మేనేజర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారులు స్పందించకుంటే జిల్లావ్యాప్తంగా అన్ని సంఘాలను కలుపుకుని పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిహెచ్ రాము, డి.శ్రీధర్, పి.కిరణ్, జివి రమణయ్య, కెఎస్ మణ్యం, ఎస్ఎస్‌వి కృష్ణ, ఎం.శేషయ్య పాల్గొన్నారు.

దళిత మహిళపై పెత్తందారు దాడి

ప్రజాశక్తి - సత్యవేడు

దళిత మహిళపై పెత్తందారు దాడిచేసిన ఘటన సత్యవేడు మండలం పేరడం గ్రామంలో చోటు చేసుకుంది. మల్లెమ్మ (60)పై అదే మండలంలోని కాదిర్వేడు గ్రామానికి చెందిన పెత్తందారు యుగంధర్ దాడిచేసి కత్తులతో ఆమె నివాసం ఉంటున్న ఇంటిని ధ్వంసం చేశాడు. బాధితురాలు చెప్పిన వివరాల మేరకు... దళితవాడలో తమ పూర్వీకులకు ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో నివాసం ఏర్పాటు చేసుకుని జీవనం మల్లెమ్మ జీవనం కొనసాగిస్తోంది. ఆ స్థలంపై కన్నేసిన యుగంధర్ గురువారం ఇంటి వద్దకు 20 మంది ఆకతాయిలతో చేరుకుని కులం పేరుతో దూషించి, ఇంటిని కత్తితో నరికి పూర్తిగా ధ్వంసం చేశాడని వాపోయింది. గతంలోనూ నకిలీ డాక్యుమెంట్ తయారు చేసుకుని, తన ఇంటి స్థలం అతనిదని దౌర్జన్యానికి పాల్పడినట్లు తెలిపారు. యుగంధర్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, తనకు రక్షణ కల్పించాలని ఎస్ఐకు ఫిర్యాదు చేశారు.



22న జీతెలుగులో '35 చిన్న కథ కాదు'

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

వినోదంతోపాటు విజ్ఞానాన్ని పెంపొందించే కార్యక్రమాలతో అలరించే జీ తెలుగు ఈ సంవత్సరం జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని 35 చిన్న కథ కాదు సినిమా ప్రసారం చేసేందుకు సిద్ధమైంది. జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా 35 చిన్నకథ కాదు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ డిసెంబర్ 22న (ఆదివారం) మధ్యాహ్నం 3 గంటలకు జీ తెలుగులో మాత్రమే ప్రసారం కానుంది. 35 చిన్న కథ కాదు సినిమా కథ లెక్కల చుట్టూ తిరుగుతుంది. తిరుపతిలో నివసించే మధ్యతరగతికి చెందిన భార్యాభర్తలు సత్య ప్రసాద్(విశ్వదేవ్రాచకొండ), సరస్వతి (నివేదా థామస్). వారికి ఇద్దరుకొడుకులు అరుణ్(అరుణ్దేవ్ పోతుల), వరుణ్(అభయ్ శంకర్).అరుణ్ గణిత నియమాలు తప్పని వాటిని ఎందుకు పాటించాలంటూ ప్రశ్నలు అడుగుతూ ఉంటాడు. మ్యాథ్స్ టీచర్ చాణక్య వర్మ(ప్రియదర్శి) అరుణ్ని జీరో అని పిలవడంతో సరస్వతి, సత్య ఆందోళన చెందుతారు. అరుణ్ అడిగే ప్రశ్నలేంటి? సరస్వతి తన కొడుకు సమస్యను ఎలా పరిష్కరిస్తుంది? అనేవిషయాలు తెలియాలంటే జీ తెలుగులో ప్రసారమయ్యే 35 చిన్న కథ కాదు సినిమా చూడాల్సిందే.

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి వచ్చే ఏడాది ఫిబ్రవరి మాసంలో ప్రారంభం కానున్న మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై స్థానిక ఆలయ పరిపాలనా భవనంలో ఈవో బాపిరెడ్డి అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గత ఉత్సవాల లోటుపాట్లను అధిగమించేలా ఈసారి ఏర్పాట్లు ఉండాలని సూచించారు. విద్యుత్, క్యూలైన్లు, ప్రత్యేక స్నాన ఘట్టాలు, ట్రాఫిక్, పార్కింగ్, విఐపి, స్థానిక భక్తుల దర్శనాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. డిప్యూటీ ఈ.ఓ కష్ణారెడ్డి, ఈఈ మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఐదేళ్ల ఆర్థిక లావాదేవీలపై...
తుడాలో విజిలెన్స్ విచారణ


ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో



తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ సంస్థ (తుడ)పై విజిలెన్స్ విచారణ ప్రారంభమయ్యింది. 19 అంశాలతో కూడిన వివరాలను ఈనెల 21వ తేదీ లోపు ఇవ్వాలని విజిలెన్స్ ఎస్‌పి ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు విజిలెన్స్ డిఎస్‌పి నోటీసులను అందించారు. దీంతో నోటీసులు అందుకున్న తుడ ఉన్నతాధికారుల్లో ఆందోళన మొదలయ్యింది. 2019, జూన్ నుంచి 2024 జూన్ వరకూ జరిగిన ఆర్థిక లావాదేవీలు, వాహనాల కొనుగోలు, ఇతర సంస్థలకు ఇచ్చిన నిధులు, చంద్రగిరి నియోజకవర్గంలో తిరుపతి రూరల్, పాకాల, చంద్రగిరి, రామచంద్రాపురం, చిన్నగొట్టిగల్లు, యర్రావారిపాలెం మండలాల్లో వెచ్చించిన నిధులు సైతం పొందుపరచాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అలాగే ఎయిర్‌బైపాస్ రోడ్డులో ఉన్న చంద్రగిరి మాజీ ఎంఎల్‌ఎ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి చెందిన సిఎంఆర్ ఇన్‌ఫ్రాకు తుడా నుంచి వచ్చిన నిధులు ఎంతో తేల్చనున్నట్లు సమాచారం. ఇదే సంస్థకు చెవిరెడ్డి తనయుడు మోహిత్‌రెడ్డి ఛైర్మన్‌గా ఉన్నారు. అయితే వందల కోట్లలో సిఎంఆర్ ఇన్‌ఫ్రా సంస్థకు తుడ నిధులు మంజూరైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఈనెల 21లోపు పూర్తి సమాచారంతో ఇవ్వాలని పేర్కొన్నారు. దీంతో గతంలోనే సిఎంఆర్ ఇన్‌ఫ్రా సంస్థకు నిధులు వద్దన్నా చెవిరెడ్డి వినకుండా నిధులు మంజూరు చేయించుకున్నారని, ప్రస్తుతం తమకు ఇబ్బందులు వచ్చే అవకాశం ఉందని ఉన్నతాధికారుల్లో గుబులు నెలకొంది.

తుడా ఛైర్మన్‌గా శంకర్‌రెడ్డి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో



తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ పాలకమండలి ఛైర్మన్ సత్యవేడు మండలం రేపల్లెవాడకు చెందిన కెఎన్ఆర్ కన్‌స్ట్రక్షన్ ఎండి కూరపాటి శంకర్‌రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నియమించనుంది. ఈ మేరకు ప్రభుత్వం నుంచి రేపోమాపో రానున్నాయి. శ్రీకాళహస్తి సీటును బొజ్జల సుదీర్‌రెడ్డి, ఎస్సీవి నాయుడుతో పాటు శంకర్‌రెడ్డి ఆశించారు. అయితే ఆ సమయంలో నారా చంద్రబాబునాయుడు పిలిపించి సత్యవేడు, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాల్లో ఎన్నికల ఆర్థిక సాయం చేసి గెలిపించి సహకరించాలని, పార్టీ అధికారంలోకి వస్తే ఉన్నతమైన పదవిని ఇస్తామని అప్పట్లో భరోసా ఇచ్చారు. ఈ మేరకు శంకర్‌రెడ్డిని తుడ ఛైర్మన్ పదవి వరించనుంది. రేపల్లెవాడకు చెందిన శంకర్‌రెడ్డి రియల్‌ఎస్టేట్, కన్‌స్ట్రక్షన్ రంగంలో ఎదిగారు. తిరుపతి మారుతీనగర్‌లో నివాసం ఉంటున్నారు. ఈ పదవి కోసం మాజీ ఎంఎల్‌ఎలు ఎస్సీవీ నాయుడు, సుగుణమ్మ, రియల్ ఎస్టేటర్ డాలర్ దివాకర్, జనసేన నుంచి డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గం ఇన్‌ఛార్జి నరసింహయాదవ్ ఆశించినా తెరపైకి రాని శంకర్‌రెడ్డిని ఈ పదవి వరించనుంది.

అల్లంత దూరాన..

కానరాని లేబర్ అధికారులు
అమలుకాని కార్మిక చట్టాలు

ప్రజాశక్తి - నాయుడుపేట

నాయుడుపేటలో లేబర్ కార్యాలయం ఉందట.. అయితే కార్మిక చట్టాలు మాత్రం ఏవీ అమలు కావు.. లేబర్ అధికారులు ఏ విధుల్లో ఉంటారో ఏమో.. అసలు ఉన్నారా అన్న ప్రశ్న కార్మిక సంఘాల నాయకులకు కలుగుతోంది.. తిరుపతి జిల్లా నాయుడుపేట పరిధిలో పదులుకొద్దీ కంపెనీలు ఉన్నాయి. వీటిలో వేలాదిమంది కార్మికులు పనిచేస్తున్నారు. వీరికి కార్మిక చట్టాలు అమలు చేసి, వారి శ్రేయస్సును కాపాడాల్సిన అధికారులు వారి ఊసే నాయుడుపేటలో కానరాకుండా ఉందన్న విమర్శలు ఉన్నాయి. కార్మిక చట్టాలు అమలుకాకుండా చాలా జాగ్రత్తగా కాపాడుకుంటూ వస్తున్నారన్నది కార్మిక సంఘాల నాయకుల విమర్శ.

అసిస్టెంట్ లేబర్ కమిషనర్, మండల లేబర్ అధికారి పరిశ్రమాధిపతులతో సన్నిహితంగా ఉంటూ, కార్మిక సంఘాల నాయకులకు కనబడకుండా ఉంటారన్నది వాదన. పరిశ్రమాధిపతులతో లోపాయికారి ఒప్పందాల వల్ల కార్మిక చట్టాలు మరుగున పడిపోతున్నాయన్నది కార్మికుల ఆవేదన. ఎప్పుడైనా పొరబాటున కనిపిస్తే ఏవైనా వివరాలు కావాలని అసిస్టెంట్ లేబర్ కమిషనర్‌ను అడిగితే, మండల లేబర్ అధికారి వద్ద ఉంటాయని చెబుతారు. మండల లేబర్ అధికారిని అడిగితే అసిస్టెంట్ లేబర్ కమిషనర్‌ను అడగండి అని చెబుతారు. మరి సమాచారం ఎవరి వద్ద ఉంటుందో వారికే ఎరుక. పరిశ్రమాధిపతులు ఏమైనా ఇబ్బందులకు గురిచేస్తే వీరి దృష్టికి తీసుకొస్తే వారు న్యాయం చేయాలన్న విషయమే కార్మికుల్లో 90 శాతం మందికి తెలియని పరిస్థితి. అంత గోప్యంగా వారు ఉంటారన్న మాట. కనీసం కార్మిక చట్టాలపైన కార్మికులకు అవగాహన కల్పించే పరిస్థితి లేకుండా పోయింది. పరిశ్రమలకు, కార్మికులకు మధ్య ప్రధాన భూమిక పోషించి కార్మిక చట్టాల అమలుకు కృషి చేయాల్సిన లేబర్ అధికారులు కనీసం కార్యాలయాల్లోనూ కనిపించకపోవడం విమర్శలకు దారితీస్తోంది. నాయుడుపేట, ఓజిలి మండలాల పరిధిలో 2004లో ఎస్ఇజడ్ వచ్చినప్పటి నుంచి ఇందులో పదుల సంఖ్యలో కంపెనీలు వచ్చాయి. లక్షకు పైగా కార్మికులు వీటిలో పనిచేస్తున్నారు. వలస కార్మికులు ఈ ప్రాంతంలో అధిక సంఖ్యలోనే ఉన్నారు. ఇంతటి అధిక సంఖ్యలో కార్మికులు ఉన్న నాయుడుపేట పరిధిలో ఆ శాఖ అధికారుల ఉనికి అంతంతమాత్రంగానే ఉందన్నది కార్మికుల ఆవేదన. ఉన్నతాధికారులు స్పందించి కార్మికులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

యాజమాన్యాల అకృత్యాలు ఎవరికి చెప్పాలి : ముకుంద, సిఐటియు

యాజమాన్యాలు చేస్తున్న అకృత్యాలకు అవధుల్లేవు. ఇటీవల నాయుడుపేటలోని ఓ ప్రధాన మార్ట్‌లో బాలికపై అపవాదు మోపడంతో ప్రాణాలను సైతం కోల్పోయింది. వందల మంది కార్మికులను రోడ్డుపై పడేస్తూ ఓ కర్మాగారం ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా లాకౌట్ విధించింది. ఏళ్ల తరబడి పనిచేసిన కార్మికులకు దిక్కుతోచని పరిస్థితి. సిఐటియు వారికి అండగా నిలిచినా, లేబర్ అధికారులు పరిశ్రమాధిపతితో మంతనాలు జరిపి సమస్యను కొలిక్కి రానీయకుండా చేస్తున్నారు. నెలనెలా వారికి అందాల్సిన ముడుపులు లేబర్ అధికారులకు అందడం వల్లనే వారికి కార్మికుల శ్రేయస్సు పట్టడం లేదన్నది మా ఆరోపణ. కనీసం అధికారులు కార్యాలయంలో ఉండే పరిస్థితి కూడా లేదు.


సన్నసందులో ఎపుడూ బీగాలు వేసి ఉండే లేబర్ కార్యాలయం

చలి 'పంజా'..!

వణుకుతున్న 'జిల్లా'
తుపాను గాలులు తోడు



ప్రజాశక్తి - తిరుపతి సిటి

తిరుపతి జిల్లాలో చలి పంజా విసురుతోంది. రోజురోజుకు తగ్గుతున్న ఉష్ణోగ్రతలు వల్ల చలి విపరీతంగా పెరుగుతుంది. పెరుగుతున్న చలిగాలుల వల్ల జిల్లా ప్రజలు వణుకుతున్నారు. మిట్ట మధ్యాహ్నం సైతం స్వెటర్లు వేసుకుని తిరగాల్సిన పరిస్థితి ఏర్పడడం గమనార్హం.

తిరుపతి జిల్లా ఆధ్యాత్మిక ప్రాంతం. విశాలమైన శేషాచల అడవులు, సుదీర్ఘమైన సముద్ర తీర ప్రాంతం. దేశ విదేశాలకు చెందిన అరుదైన పక్షులకు ఆవాసంగా మారిన పులికాట్ సరస్సు, కళ్యాణి డ్యామ్, అరణియార్, కాళంగి, మల్లిమడుగు వంటి రిజర్వాయర్లకు నెలవైన ప్రాంతం. కైలాసకోన, తలకోన, ఉబ్బల మడుగు, సదాశివకోన వంటి ప్రకతి జలపాతాలకు కొదవలేదు. తిరుపతి జిల్లా మంచి పర్యాటక కేంద్రం. ఆంధ్రా ఊటీగా పేరు గడించిన తలకోన, శేషాచలం అడవుల మధ్యలో ఉన్న తిరుమల ప్రాంతం ఎపుడూ చల్లదనంతో నిండి ఉంటుంది. అలాంటి ప్రాంతం గత పది రోజులుగా చలి ఉచ్చులో చిక్కుకుంది. గత వారం రోజులుగా పగటిపూట ఉష్ణోగ్రతలు సైతం తక్కువ నమోదు అవుతుండడం, చలి గాలులు వీస్తుండడంతో జిల్లా వాసులు చలికి వణుకుతున్నారు. పది రోజుల వ్యవధిలో రెండు తుఫాన్లు కారణంగా ఇప్పటికే అవస్థలు పడుతున్న జిల్లా వాసులకి, మరో తుఫాన్ హెచ్చరిక ఆందోళనకు గురి చేస్తుండగా, ఉష్ణోగ్రతలు సైతం తగ్గుతుండడంతో జిల్లా వాసులు భయకంపితులవుతున్నారు. రాబోవు రోజుల్లో మరింత ఉష్ణోగ్రత తగ్గుముఖం పక్కనుండడంతో పరిస్థితి ఇబ్బందికరంగా మారుతుంది. ఇప్పటికే సాయంత్రం ఐదు గంటలు దాటితే ఉదయం 8 గంటల వరకు బయట తిరగలేని పరిస్థితి. వాహనదారులు సైతం లైట్లు వేసుకొని వాహనాలు నడుపుతున్నారు. మూలిగే నక్కపై ఎలక్కాయ పడ్డట్టు మరో రెండు రోజుల్లో భారీ తుఫాన్ హెచ్చరికలు జిల్లా వాసులను ఆందోళనకు గురిచేస్తుంది. పైగా ఈ నెల 21వ తేదీ ఏకంగా రాత్రి సమయం 16 గంటల సమయం ఉంటుందని, పగటిపూట కేవలం ఎనిమిది గంటలే ఉంటుందని వాతావరణ శాఖ సూచనలు. రాబోవు రోజుల్లో పగటిపూట ఉష్ణోగ్రతే కేవలం ఆరు సెంటీగ్రేట్లకు పడిపోతుందని ప్రసార మాధ్యమాలలో వస్తున్న ప్రచారాలతో జిల్లా వాసులు మరింత భయాందోళనకు గురవుతున్నారు. గడిచిన నాలుగు రోజులుగా తిరుపతిలో పగటి పూట ఉష్ణోగ్రత 22, 21, 19, 20 సెంటీగ్రేట్లు నమోదు అయ్యాయి. చలితో ఎక్కువమంది అనారోగ్యం పాలవుతున్నారు. పండగ రోజుల్లో సైతం చాలా బిజినెస్ సెంటర్లు వినియోగదారులు లేక బోసి పోతుండడం గమనార్హం.

బైక్ నడిపేందుకు ఇబ్బందిగా ఉంది : గురుప్రసాద్, రాపిడో బైక్ డ్రైవర్



గత రెండు సంవత్సరాలుగా రాపిడ్ బైక్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాను. తెల్లవారుజామున నాలుగుగంటల నుంచి ఎనిమిది గంటల వరకు దూర ప్రాంతాలకు చెందిన రైళ్లు బస్సుల రాక వల్ల ఎక్కువ కలెక్షన్ వస్తుంది. కానీ గడిచిన వారం రోజులుగా చలి ఎక్కువగా ఉండడంతో, తెల్లవారుజామున రైడ్ కు వెళ్ళటం లేదు. పగటిపూట సైతం స్వెటర్ వేసుకుని నడుపుతున్నాను. .

చలిలోనూ పనిచేయక తప్పడం లేదు : చిన్నక్క, బాలాజీ కాలనీ



వయసు పైబడిన నేను, నా మొగుడు ఓ అపార్ట్మెంట్లో వాచ్మెన్ గా ఉంటున్నాం. విపరీతమైన చలి వల్ల ఉదయం 8 గంటలు దాటే వరకు ఇల్లు వదిలి బయటకు రాలేకపోతున్నాం. కానీ ఉదయం సమయంలో పాలు, పేపర్ వంటివి అపార్ట్మెంట్ వాసులకు అందించాల్సి ఉంది. అయినా తప్పడం లేదు. దీనివల్ల మోకాళ్ళ నొప్పులు, నడుపునొప్పులు ఎక్కువ అవుతున్నాయి.



నేటి నుంచి ఏపిపిఎస్‌సి డిపార్ట్‌మెంటల్ పరీక్షలు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఈనెల 20- 22 తేదీల్లో నిర్వహించనున్న ఏపిపిఎస్‌సి డిపార్ట్‌మెంటల్ పరీక్షల కొరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా రెవెన్యూ అధికారి పి.నరసింహులు తెలిపారు. గురువారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జరిగిన డిపార్ట్‌మెంటల్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా డిఆర్‌ఒ మాట్లాడుతూ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్‌లో పరీక్షలు జరుగుతాయని తెలిపారు. తిరుపతి మూడు పరీక్షా కేంద్రాల్లో జరుగుతాయని, 671 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిపిఎస్ సెక్షన్ ఆఫీసర్ పైడి దిలేశ్వరరావు, సహాయ సెక్షన్ అధికారి బాలకష్ణారెడ్డి, డి పి ఓ సుశీల దేవి పాల్గొన్నారు.

ఉచిత ఇసుకను వ్యాపారం చేస్తే కఠిన చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత ఇసుక పథకాన్ని వ్యాపార అవసరాలకు వాడుకుంటే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్ హెచ్చరించారు. గురువారం తొట్టంబేడు మండలంలోని విరూపాక్షపురం వద్ద ఉన్న స్వర్ణముఖి నది ఇసుక రీచ్ ను శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డితో కలిసి పరిశీలించారు. పలువురు రాత్రి వేళల్లో ఇసుకను ట్రాక్టర్లలో తీసుకెళ్తున్నారనీ, తాగి వాహనాలు నడపడం వల్ల యాక్సిడెంట్లు జరుగుతున్నాయంటూ గ్రామస్తులు కలెక్టర్ దష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నూతన ఉచిత ఇసుక విధానంలో ఎలాంటి అవకతవకలకు తావివ్వరాదని స్పష్టం చేశారు. సాయంత్రం ఆరు గంటల తర్వాత ఎలాంటి ఇసుక రవాణా నది వద్ద, రీచ్, డిపోల నుండి జరగరాదని అన్నారు. ఇసుక అక్రమ జరుగుతోందన్న అనుమానం ఉన్న ప్రాంతాల్లో పోలీస్, రెవెన్యూ అధికారులను ఇక్కడ విధులు కేటాయించి, సీసీ కెమెరాల ఏర్పాటుతో పర్యవేక్షించేలా చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం తాగి కొందరు వాహనాలు నడిపి ఢీ కొట్టడం వల్ల ఇద్దరు చనిపోయారని, సదరు నది వద్ద డ్రైవర్లకు బ్రీత్ అనలైజర్ పరీక్షలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కలెక్టర్ కు సూచించారు. ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యంపై అశ్రద్ధ వద్దు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

పేదల ఆరోగ్యంపై అశ్రద్ధ వహించకుండా మెరుగైన వైద్యం అందించాలని శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిధిలోని వైద్యాధికారులను ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశించారు. స్థానిక పంచాయతీరాజ్ అతిథి గహంలో గురువారం ఆయన ప్రభుత్వ వైద్యాధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏరియా ఆసుపత్రితో పాటు అర్బన్ హెల్త్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్లు, మందులు, వసతుల కొరతపై ఆరా తీశారు. ఆస్పత్రుల్లో కొరతలను తీర్చే బాధ్యత తాము తీసుకుంటామనీ, పేదలకు మెరుగైన వైద్యం అందించే బాధ్యత వైద్యులు తీసుకోవాలని సూచించారు. పేదలకందించే వైద్యంలో ఎలాంటి అలసత్వం చోటు చేసుకున్నా చర్యలు తప్పవని హెచ్చరించారు. శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ మదులవాణి పాల్గొన్నారు.

క్రీడల్లో శ్రీ పద్మావతి మహిళా పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - క్యాంపస్

పలమనేరులో రెండు రోజులపాటు జరిగిన రీజినల్ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా పాలిటెక్నిక్ కళాశాల ఓవరాల్ గేమ్స్ ఛాంపియన్ గా నిలిచింది. ఖో ఖో, టేబుల్ టెన్నిస్ సింగిల్స్, డబుల్స్, చెస్, బాడ్మింటన్ డబుల్స్ లో విన్నర్స్ గా, వాలీబాల్ రన్నర్స్ గా, షాట్ పుట్ లో రన్నర్ గా, రన్నింగ్స్ 100 మీ థర్డ్, 200 మీ సెకండ్, 400 మీ సెకండ్, ట్రిబుల్ జంప్ లో థర్డ్ ప్లేస్ లో ఇలా అన్ని క్రీడాంశాలలో ప్రతిభ చాటి ఓవరాల్ ఛాంపియన్ గా నిలిచింది. విజయం సాధించిన విద్యార్థులను టీటీడీ విద్యాశాఖాధికారి డాక్టర్ వై.నాగరాజు నాయుడు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.అసుంత అభినందించారు.

ఆచార్య వీణానోబుల్ దాస్ స్మారక ధర్మనిధి ఉపన్యాసం

క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఆంగ్ల శాఖ ఆధ్వర్యంలో పూర్వ ఉపకులపతి ఆచార్య వీణ నోబుల్ దాస్ ఏడవ స్మారక ధర్మనిధి ఉపన్యాసం సావేరీ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ అఫ్ రీసెర్చ్, తెలంగాణ కౌన్సిల్ అఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్, నలంద యూనివర్సిటీ పూర్వ ఆచార్యులు మిట్టపల్లి రాజేశ్వర్ వక్తగా వ్యవహరించి "నలంద మోడల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ - 21 సెంచరీ కాంటెక్స్" అనే అంశం మీద ప్రసంగించారు. సోషల్ సైన్సెస్ డీన్ ఆచార్య సి వాణి అధ్యక్షత వహించారు.

ఆన్‌లైన్‌లో టిటిడి డైరీలు, క్యాలెండర్లు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

భక్తుల సౌకర్యార్థం టీటీడీ 2025 సంవత్సర క్యాలెండర్లు, డైరీలను ఆఫ్‌లైన్‌లో ఎంపిక చేసిన ప్రాంతాలలోనూ, టిటిడి వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో భక్తులకు విక్రయిస్తోందని టిటిడి చీఫ్ పిఆర్‌ఓ డాక్టర్ తలారి రవి ఒక ప్రకటనలో తెలిపారు. 2025 సంవత్సరానికి సంబంధించి 12- పేజీలు, 6- పేజీలు, టేబుల్-టాప్-క్యాలెండర్‌లు, డీలెక్స్ డైరీలు, చిన్న డైరీలను, శ్రీవేంకటేశ్వర స్వామి, శ్రీపద్మావతి అమ్మవారి పెద్దసైజు, శ్రీవారి, శ్రీపద్మావతి అమ్మవారు ఇరువురు ఉన్న కేలండర్లను టిటిడి అందుబాటులో ఉంచింది.

నేడు జెసిఐ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

తిరుపతి(మంగళం) : శుక్రవారం తిరుపతి - కరకంబాడీ మార్గంలోని ఓ ప్రైవేటు హొటల్లో జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం జరుగుతుందని జెసిఐ నూతన అధ్యక్షులు ఆర్.శేషశాయి తెలిపారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి తిరుపతి శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులు, టిటిడి బోర్డు సభ్యులు భానుప్రకాష్ రెడ్డి హాజరై సభ్యుల చేత ప్రమాణం చేయిస్తారన్నారు. జేసిఐ ఉపాధ్యక్షులు రత్నశేఖర్, ట్రెజరర్ దిలీప్ రెడ్డి పాల్గొన్నారు.

మొబైల్ 'హంట్'.. సెల్‌ఫోన్ 'పట్టు'

ప్రజాశక్తి - తిరుపతి సిటి

నడుస్తున్నది సెల్‌ఫోన్ కాలం.. ఎవరి చేతిలో చూసినా సెల్‌ఫోన్ తప్పనిసరి.. వ్యసనాలకు అలవాటుపడిన యువత 'సెల్‌ఫోన్ల' చోరీలో రాటుతేలింది.. కళ్లు తెరచి చూసేసరికి సెల్‌ఫోన్లను చాకచక్యంగా చోరీ చేస్తున్నారు. ముఖ్యంగా తిరుపతి, తిరుమల రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు, అలిపిరివద్ద భక్తులు ఎక్కువగా ఉండే ప్రాంతం కేంద్రంగా చోరీలు జరుగుతున్నాయి. రద్దీ ఉండే ప్రదేశాల్లో కాపుగాసిన దొంగలు 'అగ్గిరి' ఫోన్లపై ఓ కన్నేసి ఉంటున్నారన్నది నిజం. చోరీ చేసిన వెంటనే 'స్విచ్ఛాఫ్' చేస్తున్నారు. దీంతో ఫోన్ పోయినవారు లబోదిబోమనే పరిస్థితి. అయితే అధునాతన సాంకేతిక నైపుణ్యంతో 'మొబైల్ హంట్' ద్వారా పోలీసు విభాగం సెల్‌ఫోన్లను రికవరీ చేస్తోంది. పోయిన ఫోన్ల ఆచూకీ గుర్తించి, బాధితులకు అందజేయడంలో రాష్ట్రంలోనే మన తిరుపతి జిల్లా పోలీసులు నంబర్ వన్‌గా ఉన్నారు.

రాష్ట్రంలోనే తిరుపతి జిల్లా ఫస్ట్
పోయిన ఫోన్లు దొరకడంతో ఆనందం
రూ.50 కోట్ల విలువైన 30వేల ఫోన్లు రికవరీ

అరచేతిలోనే ప్రపంచాన్ని చూపించే సెల్‌ఫోన్. సాంకేతికతను అందరికి అందుబాటులో ఉంచుతోంది. దేశంలో సెల్‌ఫోన్ లేని ఇల్లు లేదంటే అతిశయోక్తి కాదేమో. నిత్యావసర వస్తువుగా మారిపోయింది. చదువుకున్నోడు, చదువుకోనోడు, ఉద్యోగి, నిరుద్యోగి, కూలీ, డబ్బున్నోడు, పేదోడు, ముసలోళ్లు, కుర్రోళ్లు, పిల్లలు, పెద్దలు, ఆడ మగ అనే తేడా లేదు. అందరి చేతుల్లోనూ సెల్‌ఫోన్లు ఉంటున్నాయి. ఈమెయిల్, వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్, అనేక యాప్‌లు ప్రపంచాన్ని దగ్గర చేస్తున్నాయి. వాట్సాప్ కాల్స్ ద్వారా ఎంత దూరంలో ఉన్నా దగ్గరైపోతున్నారు. ఓ రకంగా బంధాలకు దూరమైన మనిషి సెల్‌ఫోన్‌కు దగ్గరయ్యారని చెప్పవచ్చు. సెల్‌ఫోన్ లేకుంటే మనిషికి పిచ్చిపట్టే పరిస్థితి వెళ్లిపోతోంది. మనిషితో అంతలా పెనవేసుకు పోయిన సెల్‌ఫోన్ వినియోగం కూడా అంతే స్థాయిలో పెరిగింది. వారివారి స్థాయిని బట్టి మినిమం ఐదువేల నుంచి లక్షల్లో ధర పలుకుతోంది. దీంతో జులాయిలు సెల్‌ఫోన్ల చోరీకి అలవాటు పడిపోయారు.

సెల్‌ఫోన్ల చోరీని అరికట్టేందుకు పోలీసు విభాగం సరికొత్త ఆలోచనను తెరపైకి తెచ్చింది. సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో మొబైల్ హంట్ యాప్‌ను పోలీసులకు అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ పరిజ్ఞానం ద్వారా చోరీకి గురైన ఫోన్ ఎక్కడుంది? సిమ్ కార్డు మార్చి వేరే సిమ్ కార్డు వేసినా ఫోన్ ఉన్న ప్రాంతాన్ని పసిగట్టవచ్చు. ఈ పరిజ్ఞానంతో పోలీసులు చోరీకి గురైన సెల్‌ఫోన్లను తేలిగ్గా రికవరీ చేసి బాధితులకు అప్పగిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ పరిజ్ఞానాన్ని అమలు చేశారు. కానీ తిరుపతి జిల్లా పోలీసులు మొబైల్ హంట్ పద్ధతి ద్వారా సత్ఫలితాలను పొందుతున్నారు. ఇప్పటికి 12 విడతలుగా జిల్లా వ్యాప్తంగా చోరీకి గురైన 30వేల సెల్‌ఫోన్లను రికవరీ చేశారు. వాటి విలువ సుమారు 50 కోట్లు పైగా ఉంటుంది. 12వ విడతలో 7 కోట్ల 56 లక్షల 40వేల రూపాయల విలువ చేసే 4275 సెల్‌ఫోన్లు, 11వ విడతలో 6కోట్ల రూపాయల విలువ చేసే 3840 సెల్‌ఫోన్లు రికవరీ చేయగా, నెల రోజుల వ్యవధిలో మొబైల్ హంట్ ద్వారా మరో 87 లక్షల రూపాయల విలువగల 435 ఫోన్లను రెండు రోజుల క్రితం పోలీసులు రికవరీ చేసి బాధితులకు అందజేయడం గమనార్హం. సెల్‌ఫోన్ పోగొట్టుకున్న సిఈఐఆర్‌లో ఫిర్యాదు చేస్తే పోలీసులు బాధితులకు న్యాయం జరిగేలా చూస్తారు. బాధితులు తమ పూర్తి ఆధారాలతో పోలీసులకు ఫిర్యాదు చేస్తే తప్పకుండా న్యాయం జరుగుతుందన్న 'కాన్ఫిడెన్స్'ను పోలీసు శాఖ కల్పిస్తోంది.

మంచి ఫలితాలను ఇస్తోంది
సుబ్బరాయుడు, జిల్లా ఎస్‌పి, తిరుపతి

చోరీకి గురైన సెల్‌ఫోన్ల రికవరీలో మొబైల్ హంట్ ఎంతో ఉపయోగపడుతోంది. దీని ద్వారా జిల్లా పోలీసులు వీలైనంత తొందరగా చోరీకి గురైన సెల్‌ఫోన్లను రికవరీ చేస్తున్నారు. పోగొట్టుకున్న బాధితులు సిఈఐఆర్‌లో ఫిర్యాదు చేస్తే, వాటి ఆధారంగా దర్యాప్తు జరిపి, బాధితులకు న్యాయం చేస్తున్నాం. ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసి, పోలీసుల సహకారం పొందాలి.





రైల్వే పెన్షనర్లకు ఇంక్రిమెంట్ ఇవ్వాలి

ప్రజాశక్తి -రేణిగుంట

రైల్వే పెన్షనర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, కమ్యూటేషన్‌ను పది సంవత్సరాల ఎనిమిది నెలలకు ఆపేసి ఎక్కువగా వసూలు చేసిన డబ్బును తిరిగి ఇవ్వాలని ఆలిండియా రిటైర్డ్ రైల్వే మెన్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సాగరం శ్రీధర్ డిమాండ్ చేశారు. రేణిగుంట రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఛైర్మన్ ఎస్.ఆసన్ సాహెబ్ అధ్యక్షతన సభ జరిగింది. సెక్రటరీ జి.జయంత్‌కుమార్ పెన్షనర్లను ఉద్దేశించి ప్రసంగించారు. రైల్వే పెన్షనర్లు అందరికీ డిజిటల్ పాస్ కాకుండా మామూలు పాసు ఇవ్వాలని, పెన్షనర్లను ఇన్కమ్ టాక్స్ పరిధి నుంచి విముక్తి కల్పించాలని, రివైజ్డ్ పెన్షన్ పే ఆర్డర్లను ఇప్పించాలని, పెన్షనర్లకు ఉద్యోగస్తులతో సమానంగా హెచ్‌ఆర్‌ఏ ఇవ్వాలని, నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని, పెన్షనర్లకు 65 సంవత్సరముల నుండి ఐదు పర్సెంట్ ప్రతి ఐదు సంవత్సరాలకు పెంచాలన్నారు. సీనియర్ సిటిజనులకు రైలు ప్రయాణంలో పురుషులకు 40 శాతం, స్త్రీలకు 50 శాతం రాయితీలను పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ పి రఘునాథ్ రెడ్డి, సహాయ కార్యదర్శులు బి రాజేంద్రన్, పి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆ 'సీటు' చాలా 'రేటు'

రూ.2 కోట్లు చెల్లించేందుకూ పోటీ
రేణిగుంట సబ్‌రిజిస్ట్రార్ పోస్టుకు డిమాండ్
చీకటి రిజిస్ట్రేషన్ల సామ్రాజ్యంగా ప్రసిద్ధి



ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో సబ్ రిజిస్ట్రార్లదే హవా. రాష్ట్ర ఆదాయంలో కీలకంగా ఉన్న ఆ శాఖలో అక్రమాదాయానికి కొదవ ఉండదనేది బహిరంగ రహస్యమే. అలాంటి శాఖలో బదిలీలు అంటే మామూలు విషయం కాదు. కొన్ని సీట్లు భారీగా రేటు పలుకుతాయని ఆ శాఖలో తరచూ వినిపించే మాట. తమకు కావల్సిన చోటుకు వెళ్లేందుకు ఎంతైనా ఇచ్చుకునేందుకు అధికారులు సిద్ధమవుతారు. ఆదాయం ఎక్కువగా ఉండే చోట ఉద్యోగం కోసం పైస్థాయి అధికారులకు కోట్లు కుమ్మరిస్తూ పోస్టు దక్కించుకుంటున్నారనే ప్రచారం ఉంది. ప్రస్తుతం ఇటువంటి తంతే రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ పోస్టు కోసం జరుగుతున్నట్లు సమాచారం. చీకటి రిజిస్ట్రేషన్ల సామ్రాజ్యంగా ఈ కార్యాలయం ప్రసిద్ధికెక్కింది.

జిల్లాలో గూడూరు, కోట, నాయుడుపేట, సూళ్లూరుపేట, వెంకటగిరి, చిన్నగొట్టిగల్లు, చంద్రగిరి, పాకాల, పిచ్చాటూరు, పుత్తూరు, రేణిగుంట, సత్యవేడు, శ్రీకాళహస్తి, తొట్టంబేడు, తిరుపతి ఆర్వో, తిరుపతి -రూరల్ - సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. ఇందులో రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి ఉండే డిమాండ్ అంతా ఇంతా కాదు. ఈ - కార్యాలయంలో దళారుల నుంచి సబ్ రిజిస్ట్రార్ వరకు అక్రమ వసూళ్లు నడుస్తాయన్నది బహిరంగ రహస్యం. అందుకే ఈ పోస్టుకు ఫుల్ డిమాండ్ ఉంది. ప్రస్తుతం ఈ పోస్టు ఖాళీగా ఉంది. ఈ పోస్టు కోసం తిరుపతి, చిత్తూరు జిల్లాలకు చెందిన సబ్ రిజిస్ట్రార్లు ముమ్మర ప్రయత్నం చేస్తున్నారు. రూ.2 కోట్లు ఇచ్చి పోస్టు దక్కించుకోడానికి ప్రయత్నాలు లోపాయికారిగా జరుగుతున్నాయన్నది వాస్తవం.

మామూళ్లు ఇస్తేనే...

డీకేటీ స్థలాలతో పాటు కాల్వ పోరంబోకు, కుంట పోరంబోకు, అటవీ స్థలాలు, 22ఏ పరిధిలో ఉన్న స్థలాలను రిజిస్ట్రేషన్ చేయించడంలో ఇక్కడి దళారులు చేతివాటం ప్రదర్శిస్తారు. మండల పరిధిలో అనేక / పరిశ్రమలు, విద్యాసంస్థలు ఉన్నాయి. అలాగే విమానాశ్రయ చుట్టుపక్కల భూములకు విపరీతమైన డిమాండ్ ఉంది. ఇక్కడ ప్రతి రోజూ 25 నుంచి 50 రిజిస్ట్రేషన్లు జరుగుతాయి. భూముల మార్కెట్ విలువను బట్టి రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు మామూళ్ల రూపంలో ఒక శాతం వారికి ఇస్తేనే రిజిస్ట్రేషన్లు జరుగుతాయి. ఇటీవల ఇక్కడ పనిచేస్తున్న సబ్ రిజిస్ట్రార్‌పై ఆరోపణలు రావడంతో ఆయనను సస్పెండ్ చేశారు. ఇక్కడ ఎవరు పనిచేసినా ఆరోపణలతో సస్పెండయ్యే వెళుతుండటం గమనార్హం. ఇంతటి ఆదాయం గల రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ పోస్టు ప్రస్తుతం ఖాళీగా ఉంది. ఈ పోస్టు కోసం ఆశావాహులు గట్టి పోటీనే ఇస్తున్నారు. విశేషమేమంటే సస్పెండైన అధికారులూ పైరవీల్లో పోస్టు దక్కించుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారని తెలుస్తోంది.



హాస్టల్స్ మరమ్మతులు చేపట్టాలి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

నగరంలోని ఐదు సాంఘీక సంక్షేమ హాస్టల్స్‌లో మరమ్మత్తులు జనవరి నెలలోపు పూర్తి చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆదేశించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి సంక్షేమ హాస్టల్స్ లో చదువుకుంటున్న విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు ఆయన తెలిపారు. స్థానిక చెన్నారెడ్డి కాలనీలోని హాస్టల్స్ ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గురువారం ఉదయం పరిశీలించారు. మొదటగా ఎస్సీ గర్ల్స్ హాస్టల్ ను పరిశీలించగా హాస్టల్ ఫ్లోరింగ్ పెచ్చులు ఊడి ఉండటాన్ని గమనించారు. అలాగే హాస్టల్ లోని ఏ ఒక్క బాత్ రూంకు తలుపులు లేకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హాల్‌లోకి మూత్రవిసర్జన వాసన కొడుతుండటం పట్ల ఆయన అసంతప్తి వ్యక్తం చేశారు. తాజా కూరగాయలనే వాడాలని ఆయన ఆదేశించారు. కాగా గర్ల్స్ హాస్టల్ ఆవరణలో ఖాళీ మందు బాటిల్ ఉండటంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నరసింహాచ్చారి, టిడిపి నాయకులు మహేష్ యాదవ్, పాటకం వెంకటేష్ పాల్గొన్నారు.

పరిశ్రమలను ప్రోత్సహించేందుకు తీసుకున్న చర్యలేంటి : ఎంపి

తిరుపతి టౌన్ : సూక్ష్మ, చిన్న , మధ్యతరహా పరిశ్రమలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, ఆర్థిక మద్దతు అంశాల గురించి తిరుపతి ఎంపి మద్దిల గురుమూర్తి పార్లమెంట్‌లో ప్రస్తావించారు. క్రెడిట్ గ్యారంటీ పథకాన్ని విస్తరించాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తుందా అని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ పరిశ్రమల పరిధి, కవరేజి వివరాలు తెలపాలని కోరారు. ఈ ప్రశ్నకి కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శోభ కరంద్లాజే సమాధానం ఇస్తూ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకి యంత్రాలు, పరికరాల కొనుగోలు కోసం టర్మ్ లోన్‌లను సులభతరం చేస్తూ ఎటువంటి ఆస్తి గ్యారంటీ, థర్డ్-పార్టీ గ్యారెంటీ లేకుండా క్రెడిట్ గ్యారెంటీ స్కీమ్ ప్రవేశపెట్టామని తెలిపారు.

మినీ గోకులాలను నాణ్యతతో నిర్మించండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

పాడి రైతుల అభివద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న మినీ గోకులం షెడ్లు నాణ్యతతో ఉండాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులను ఆదేశించారు. తొట్టంబేడు మండలంలోని చిన్న సింగమాల, పెద్దకన్నలి పంచాయతీల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నిర్మిస్తున్న మినీ గోకులం షెడ్లను గురువారం కలెక్టర్ పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. పనుల్లో నాణ్యత ఉండాలన్నారు. శ్రీకాళహస్తి ఆర్డిఓ శ్రీ భాను ప్రకాష్ రెడ్డి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు శ్రీనివాస ప్రసాద్, పంచాయతీరాజ్ ఈఈ శ్రీరామ్ మోహన్, డీఈఈ వినోద్ కుమార్ రెడ్డి, ఏపీడి ప్రేమ్ కుమార్, ఎంపీడీవో సురేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

చిన్నగొట్టిగల్లు: ఏనుగుల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని టిడిపి మండల కన్వీనర్ బెల్లంకొండ మురళి డిమాండ్ చేసారు. యర్రావారిపాళెం, చిన్నగొట్టిగల్లు మండలంలోని ఏనుగులవల్ల నష్టపోయిన రైతులతో కలసి భాకరపేట ఫారెస్ట్ రేంజ్ అధికారికి వినతిపత్రం అందించారు. నష్టపోయిన రైతులకు వరికి ఎకరాకు లక్ష రూపాయలు, టమోటా పంటకు రెండు లక్షల రూపాయలు పరిహారం అందించాలని కోరారు.

చెవిరెడ్డి పేరు తొలగింపుపై రభస

ప్రజాశక్తి - రామచంద్రాపురం (చంద్రగిరి)







మహిళా భవనం పై ఉన్న చంద్రగిరి మాజీ ఎంఎల్ఎ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పేరును విశ్రాంత ఉద్యోగులు గురువారం తొలగించారు. దీంతో స్థానిక వైసిపి సానుభూతిపరులకు, విశ్రాంత ఉద్యోగుల మధ్య కొంతసేపు వాగ్వివాదం చోటు చేసుకుంది. చంద్రగిరి పట్టణంలో గత వైసిపి ప్రభుత్వ హయాంలో డ్వాక్రా మహిళల కోసం మహిళా భవనం నిర్మించారు. ఆ మహిళా భవనం ప్రారంభోత్సవం సందర్భంగా స్లాబ్ ముందర అప్పటి ఎమ్మెల్యే ప్రారంభకులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పేరును సిమెంటుతో ఏర్పాటు చేశారు. ఆ మహిళా భవనాన్ని ప్రస్తుతం విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల కోసం కేటాయించారు. మహిళా భవనం ముందు ఇనుప రేకులను అమర్చుకునే క్రమంలో చెవిరెడ్డి పేరును తొలగించడంతో వివాదం మొదలయ్యింది. చెవిరెడ్డి పేరు తొలగించాల్సిన అవసరం ఏమొచ్చిందని స్థానికులు కొంతమంది ప్రశ్నించగా, తాము రేకులు ఏర్పాటు చేసేందుకే పేరు తొలగించామని విశ్రాంత ఉద్యోగులు తెలిపారు. రేకులు బిగించేందుకు ఇనుప క్యాంపులను బిగించేందుకు పేరు తొలగించామని చెప్పారు. ఇది మహిళా భవనమని, ఆ పేరును ఎందుకు తొలగిస్తారని మహిళలు విశ్రాంతి ఉద్యోగులపై తిరగబడ్డారు. ఈ విషయమై విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులను వివరణ కోరగా రేకులను అమర్చుకునేందుకు అడ్డంగా ఉన్నందున తొలగించామే తప్ప, వేరే ఉద్దేశ్యం లేదని తెలిపారు.

కరెంట్ పొదుపుతో భావితరాలకు భరోసా

ప్రజాశక్తి - తిరుపతి సిటీ, యంత్రాంగం

కరెంట్‌ను పొదుపు చేసి భావితరాలకు భరోసా ఇద్దాం అని ఆపరేషన్ ఎస్ఇ సురేంద్రనాయుడు అన్నారు. జాతీయ విద్యుత్ ఇంధన పొదుపు వారోత్సవాలు పురస్కరించుకుని గురువారం ర్యాలీ నిర్వహించారు. ఎస్ఇ ఆపరేషన్ నుంచరి ఆర్డీవో కార్యాలయం వరకూ ప్రదర్శన సాగింది. కరెంట్ ఆదాపై ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించారు. ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ విన్నకోటి చంద్రశేఖర్‌రావు, రూరల్ డిఇ వాసురెడ్డి, డిఇటి వాసవి లత పాల్గొన్నారు. ఎంఆర్‌పల్లి జడ్‌పి హైస్కూల్లో నిర్వహించిన పోటీల్లో విద్యార్థులకు బహుమతులను విద్యుత్ శాఖ తరపున ప్రదానం చేశారు.



ఏర్పేడులో కరపత్రాలను పంపిణీ చేశారు. ఎపిడిఎస్‌పిఎల్ ఎఇ వాసుదేవయ్య, జెఇ రుతిక, లైన్ ఇన్‌స్పెక్టర్ గోపాల్, పృధ్వీ పాల్గొన్నారు.పుత్తూరులో డిఇ దేవా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

ప్రపంచ ఆర్థిక ప్రక్రియలపై అవగాహన అవసరం



ప్రజాశక్తి - క్యాంపస్

ప్రపంచ ఆర్థిక ప్రక్రియలపై లోతైన అవగాహన అవసరమనీ ఆర్థిక వేత్తలు పేర్కొన్నారు. అల్ఫాబి విశ్వవిద్యాలయంలో "కజాఖ్స్తాన్-ఇండియా: ఎఫెక్టివ్ లాజిస్టిక్స్ లింక్‌లు" అనే అంశంపై అర్థవంతమైన చర్చ ఎస్జిడి 4 "సమిష్టి మరియు సమానమైన నాణ్యమైన విద్యను నిర్ధారించడం, అందరికీ జీవితకాల అభ్యాస అవకాశాలను ప్రోత్సహించడం" అంశాలపై చర్చించారు. రవాణా, వాణిజ్య లాజిస్టిక్స్ రంగంలో రెండు దేశాల మధ్య సహకారం, ప్రస్తుత ఆశాజనకమైన రంగాలపై పాల్గొనేవారు చర్చించారు. ఈ కార్యక్రమానికి భారతదేశం, పాకిస్తాన్‌ల నుంచి అంతర్జాతీయ విద్యార్థులు హాజరయ్యారు. ఆహ్వానిత అతిథి తారా చంద్ నెహ్రా - ఇండియాసియా గ్లోబల్ డైరెక్టర్, కజకిస్తాన్‌లోని ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ కల్చర్ ప్రెసిడెంట్, స్పైస్ మంత్ర, ఫియస్టా రెస్టారెంట్ల అధిపతి, అంతర్జాతీయ వాణిజ్యంలో అనుభవం ఉన్న ఉపాధ్యాయులు, లాజిస్టిక్స్ గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో వ్యాపార సాంకేతిక విభాగం ఉపాధ్యాయులు జిఎమ్. ముఖమెడియేవా, ఇబ్రయేవా ఎల్ ఎమ్, సర్టోవా ఆర్ బి, చెమిర్బయేవా ఎమ్ బి, డా.సింగమల వెంకట రవితేజ పాల్గొన్నారు.

డిజిటల్ చెల్లింపులపై అప్రమత్తంగా ఉండాలి

రామచంద్రాపురం : గ్రామీణ ప్రాంతాలలోని మహిళలు ఆన్లైన్లో నగదు చెల్లింపులు చేసేటప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పూర్ణిమ అన్నారు. గురువారం వెలుగు కార్యాలయంలో డ్వాక్రా మహిళలకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ నేరగాళ్లు మహిళలను టార్గెట్ చేస్తున్నారన్నారు. మీ ఆన్లైన్ పేమెంట్ కు సంబంధించి ఎవరు ఓటీపీలు అడిగినా చెప్పరాదని అవగాహన కల్పించారు. ఎల్డిఎం చీఫ్ మేనేజర్ విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రైమ్ మినిస్టర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ స్కీం మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. సప్తగిరి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ వి రాధాకష్ణ మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు విరివిగా బ్యాంకు రుణాలు మంజూరు చేస్తున్నామని, తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లింపులు సక్రమంగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ వరలక్ష్మి, ఏపిఎం, గురుమూర్తి పాల్గొన్నారు.

'ప్రజాశక్తి' వార్తకు స్పందన నడవలూరులో ప్రత్యేక వైద్యశిబిరం

ప్రజాశక్తి - రామచంద్రాపురం

వర్షాకాలం నేపథ్యంలో గ్రామాలలో పంచాయతీ అధికారులు డ్రై డే ను విధిగా నిర్వహించి అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి సుశీల దేవి అన్నారు. మండలంలోని నడనూరు గ్రామంలో డెంగీ జ్వరాలతో గ్రామస్తులు మంచాన పడి మగ్గుతున్న నేపథ్యంలో గురువారం పజాశక్తి' దినపత్రికలో నడవలూరులో డెంగీ జరాలు అనే శీర్షికతో వార్త ప్రచురితమయ్యింది. స్పందించిన సుశీలాదేవి గ్రామంలో పర్యటించారు. పరిసరాలు శుభ్రం చేయించాలని పంచాయతీ కార్యదర్శి సుమలతను ఆదేశించారు. ఇంటింటికి వెళ్లి జ్వర పీడితులను పరామర్శించారు. ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించి 32 మంది రోగులకు వైద్యసేవలను అందించారు.



తమ్ముని ఫిర్యాదుతో పోస్టుమార్టం

ప్రజాశక్తి - బిఎన్ కండ్రిగ

తొట్టంబేడు మండలం దొంగలముడురు గ్రామానికి చెందిన ఉదయ్ కుమార్(40) మతిపై అనుమానం ఉన్నట్లు తమ్ముడు భానుప్రసాద్ బీఎన్ కండ్రిగ పోలీసుస్టేషనలో ఫిర్యాదు చేశారు. దీనిపై తొట్టంబేడు తహసీల్దార్ మధుసుధనరావు సమక్షంలో పూడ్చిన మతదేహన్ని ఇద్దరు డాక్టర్లు గురువారం పోస్టుమార్టం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ విశ్వనాథ నాయుడు కథనం మేరకు వివరాలు.. దొంగలముడురు గ్రామానికి చెందిన ఉదయ్ కుమార్ బీఎన్ కండ్రిగ మండలం పల్లమాల గ్రామ చెరువు దగ్గర ఈ ఏడాది జూన్ నెల 21న శవమై కనిపించాడు. దీంతో స్థానికులు కుటుంబ సభ్యులకు సమచారం అందించడంతో క్రిస్టియన్ ఆచారంతో దహన క్రియలు చేశారు. కొన్ని రోజుల తరువాత తమ్మునికి అన్న మ తిపై అనుమానం రావడంతో మతి పట్ల అసలు విషయాలు బయటకు తేవాలని బీఎన్ కండ్రిగ పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న ఎస్ఐ విశ్వనాథ నాయుడు గురువారం దొంగలముడురు గ్రామంలో శవాన్ని బయటకు తీసి తహసీల్దార్ సమక్షంలో ఇద్దరు డాక్టర్లు హరిత, జ్యోతిప్రసూన పోస్టుమార్థం నిర్వహించారు. కేసు పూర్తి స్థాయిలో దర్యాప్తు జరిపి వివరాలను అందిస్తామని తెలిపారు.

పేద కుటుంబానికి ఆర్థిక సాయం

ఏర్పేడు: ఏర్పేడు మండలం కష్ణం పల్లి గ్రామ పంచాయతీలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన పూజారి గోపాల్ రెడ్డి కర్మ క్రియలకు ఎమ్మెల్సీ డాక్టర్. సిపాయి సుబ్రమణ్యం హాజరై వాళ్ల కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేశారు. ఏపీ బీసీ సంఘం అధ్యక్షులు బాలాజీ ప్రసాద్ రెడ్డి, మాజీ వన్ని రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ భరత్ రెడ్డి రత్నం రెడ్డి పాల్గొన్నారు.

సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోండి: శోభన్ బాబు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):

ప్రధానమంత్రి అనుసూచిత జాతీయ అభ్యుదయ యోజన పథకం (ఉన్నతి యూనిట్), ఏపీ ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా పరిధిలోని డ్వాక్రా సంఘాలలో ఉన్న 106 మంది సభ్యులకు జీవనోపాదుల క్రింద సబ్సిడీతో కూడిన రూ.50 వేల రూపాయల రుణాన్ని ఇవ్వడం జరుగుతోందని, ఈ అవకాశాన్ని సంఘం సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శోభన్ బాబు కోరారు. జిల్లా మొత్తంలో 106 మందిని ఎంపిక చేశామన్నారు. లక్ష నుండి 3 లక్షల రూపాయల వరకు రుణం మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జ్యోతి, ఏపీడి ప్రభావతి, ఏపీఎం విజయ్ కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి- తిరుపతి సిటీ

ఐఎఫ్ సిఎం మినిస్ట్రీస్, కడప ఇండిపెండెంట్ పాస్టర్స్ ఎవాంజిలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్, ఆంధ్ర ప్రదేశ్ బిషప్ కౌన్సిల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో సెమి క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎన్జీవో కాలనీలోని ఐక్యారాధన చర్చిలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ ఛైర్మన్ డాక్టర్ యలమంచిలి ప్రవీణ్ కుమార్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి, ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ జనరల్ సెక్రటరీ బిషప్ వానాల డేవిడ్ రాజు హాజరయ్యారు.

ఇంపాక్ట్ మోటివేషనల్ స్పీకర్‌గా ఎ.మునీంద్ర

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

ఇంటింటికి ఒక స్పీకర్, ఊరికి ఒక ట్రైనర్ ఉండాలనే లక్ష్యంతో గత 27 సంవత్సరాలుగా లక్షల మందికి ఉచిత మోటివేషన్ చేస్తూ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్న గంపా నాగేశ్వరావు జరిపిన శిక్షణ కార్యక్రమంలో తిరుపతికి చెందిన అల్లామడుగు మునీంద్ర శిక్షణ పొంది ఉత్తమ మోటివేషనల్ స్పీకర్ గా సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ సందర్భంగా మునీంద్ర మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను మోటివేట్ చేస్తూ గైడ్ చేస్తూ ఉన్నత లక్ష్యాలు చేరుకునే విధంగా సలహాలు సూచనలు అందిస్తానని తెలియజేశారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణ మునిసిపల్ హై స్కూల్‌లో గురువారం గోల్ సీటింగ్‌పై అవగాహన కల్పించారు. ఇంపాక్ట్ ఇంచార్జ్ తహసున్నిసా బేగం పాల్గొన్నారు.